# Lecture on Culinary History through Sanskrit and Tamil Texts

తేది:06.09.2017

పాకశాస్త్రంపై తమిళంలో మరియు సంస్కృతంలో లభిస్తున్న ఆధారాలపై టెక్సాస్ యూనివర్సిటీ, అమెరికాలో పరిశోధన చేస్తున్న శ్రీమతి ఆండ్రియా లోరిన్ గూటెర్గ్ బుధవారం ద్రావిడ విశ్వవిద్యాలయానికి విచ్చేసి ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. వర్సిటీ భాషాభవనంలో సెమినార్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో వర్సిటీ బోధన సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ... భారతదేశంలో ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో పాకశాస్త్రంపైన రాజులు, దేవాలయాలపైన నిక్షిప్తమైన లిపిలో విస్తారంగా చర్చించారని తెలిపారు. దక్షిణ భారతదేశంలో ప్రముఖ ఆధ్యాత్మిక పట్టణాలైన తిరుపతి, తంజావూరు, మధురై, శ్రీరంగం తదితర ప్రాంతాలను సందర్శించి అక్కడ దేవతామూర్తులకు నైవేద్యంగా సమర్పించే ప్రసాదాల గురించి క్షుణ్ణంగా తన పరిశోధన చేసిన అంశాల గురించి వివరించారు. ఇందులో ప్రధానంగా శ్రీరంగంలో విష్ణువు దేవునికి సమర్పించే 'అప్పం' అనే ప్రసాదం గురించి మరియు దాని వైద్య సంబంధమైన ప్రాముఖ్యతను గురించి వివరించారు. పూర్వకాలంలో దేవాలయాలనేటివి సమాజంలో ప్రతి ఒక్కరూ సందర్శించి అక్కడనే ప్రసాదాలను తయారు చేసి దేవుళ్ళకు నైవేద్యంగా సమర్పించి అనంతరం స్వీకరించే సాంప్రదాయం ఉన్నట్లు ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ... ప్రపంచంలోనే దక్షిణ భారతదేశంలో అవలంభిస్తున్న పాకశాస్త్ర సాంప్రదాయాలు మంచి ఆరోగ్యానికి దోహదపడేలా ఉన్నాయని చెప్పారు.

అనంతరం మంగళవారం బెంగళూరు నగరంలో హత్యకు గురైన ప్రముఖ జర్నలిస్ట్, స్త్రీవాది గౌరీ లంకేష్‌కు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, ఆచార్య వివేకానందగోపాల్, ఆచార్య కె.శారద, డా.దైవదత్తం, డా.పి.మురళీకృష్ణారెడ్డి, బోధన సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


06-09-2017
02.30 PM
A SPECIAL LECTURE BY
MS. ANDREA LORENE GUTIERREZ
(SCHOLAR FROM THE UNIVERSITY OF TEXAS, AUSTIN)
ON THE TITLE
CULINARY HISTORY THROUGH SANSKRIT AND TAMIL
(BASED ON ROYAL MSS., ENCYCLOPAEDIAS & INSCRIPTIONS
BY THE DEPT. OF TAMIL
DRAVIDIAN UNIVERSITY


06-09-2017
02.30 PM
A SPECIAL LECTURE BY
MS. ANDREA LORENE GUTIERREZ
(SCHOLAR FROM THE UNIVERSITY OF TEXAS, AUSTIN)
ON THE TITLE
CULINARY HISTORY THROUGH SANSKRIT AND TAMIL
BASED ON ROYAL MSS., ENCYCLOPAEDIAS & INSCRIPTIONS
BY THE DEPT. OF TAMIL
DRAVIDIAN UNIVERSITY



